తలంబ్రాలు అందించడం దక్కిన భాగ్యం



సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవ గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 5: గజ్వేల్‌కు చెందిన రామకోటి భక్తసమాజం ఆధ్వర్యంలో గోటితో వలిచిన తలంబ్రాలను భద్రాచలం దేవాలయానికి అందించడం గజ్వేల్ ప్రాంతానికి దక్కిన భాగ్యమని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. భద్రాచలం దేవాలయంలో ఆదివారం జరిగే సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి సంబంధించిన గోడపత్రికను ప్రజ్ఞాపూర్‌లో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సామాజిక సమరత రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరేశ్‌బాబు, మాజీ కౌన్సిలర్లు మెట్టయ్య, కనకయ్య, నాయకులు ఏల వెంకటేశ్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి

తొగుట, ఏప్రిల్ 5: హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో బహిరంగ సందర్భంగా శనివారం తొగుటలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం, ప్రత్యేక రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. 25 ఏండ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు. మండ లం నుంచి 2500 మందిని బహిరంగ సభకు తరలిస్తామన్నారు. సొసైటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, మార్కెట్ చైర్మన్లు కనకయ్య, బక్క కనకయ్య, నాయకులు స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, రమేశ్, లక్ష్మారెడ్డి, రమేశ్, స్వామి, ఎల్లం, నరసింహులు, అరుణ్‌మమార్, వెంకట్‌గౌడ్, నరేందర్, అనిల్, బైరాగౌడ్, బాలరాజు, యాదగిరి, మధుసూదన్‌రెడ్డి, రాఘవులు, శ్రీనివాస్, పరమేశ్వర్ రెడ్డి, రమేశ్, అనిల్, ప్రభాకర్‌రెడ్డి, బాలరాజు, రాజిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

కూలీలకు పనులు దూరంచేస్తున్న ప్రభుత్వాలు

కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

చేర్యాల, ఏప్రిల్ 5: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తెచ్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు పనులు దూరం చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట్ మావో ఆరోపించారు. శనివారం మండలంలోని చిట్యాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట ప్రకారం పనిచేసిన 15 రోజుల్లో కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని, పనిప్రదేశంలో తాగునీరు తదితర వసతులు కల్పించాలన్నారు. జాబ్‌కార్డు ఉన్నవారికి పూర్తిస్థాయిలో పనులు కల్పించడం లేదన్నారు. రెండు నెలలుగా పని చేసిన కూలీలకు కూలి డబ్బులు చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఎల్లయ్య, భాగ్యలక్ష్మి, పోశవ్వ, రేణవ్వ, స్వప్న, లక్ష్మి, రజిత, కిష్టయ్య, యాదయ్య పాల్గొన్నారు.

పెన్షన్ సవరణలను ఉపసంహరించుకోవాలి

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 5: కేంద్ర ప్రభుత్వం పౌరసేవల నిబంధనల సవరణ చట్టం పేరుతో పాత పెన్షన్ నిబంధనల్లో మార్పు చేయటాన్ని ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శనివారం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక బిల్లును గుట్టుచప్పుడు కాకుండా పౌర సేవల నిబంధనల సవరణ బిల్లు ప్రవేశ పెట్టిందని, ఈ సవరణతో పాత పెన్షన్ (ఓపీఎస్) లోని పెన్షనర్లకు గొడలి పెట్టులాంటిదని మండిపడ్డారు. కేంద్రం తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆర్థిక భద్రతకు భరోసా లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని(సీపీఎస్) రద్దుచేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. ఉద్యోగ వర్గాలు ఉద్యమిస్తుంటే సీపీఎస్ స్థానంలో ఏభద్రత లేని ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్) ప్రవేశపెట్టి గందరగోళానికి గురిచేస్తుందన్నారు. కేంద్రం వెంటనే పౌర సేవలు నిబంధనల సవరణల బిల్లును రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 5 : సిద్దిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని మాడ్యులర్స్ పాఠశాలలో శనివారం మాడ్యుఫెస్ట్ జరిగింది. ఇందులో భాగంగా ఐదోతరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే, ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మిథున్ నితిన్ మాట్లాడుతూ.. చదువుతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చేలా పాఠశాలలో భగవద్గీత పారాయణం, యోగా, రోబోటిక్ నైపుణ్య బోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ జ్యోతి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లద్నూర్ పాఠశాల వార్షికోత్సవం

సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 5: మద్దూరు మండలంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పోకల రవీందర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు, ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ఆటపాటలతో సందడి చేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ గొరిగె శారద, హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ ఇన్‌చార్జి ఈవోగా అన్నపూర్ణ

చేర్యాల, ఏప్రిల్ 4 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.అన్నపూర్ణను శనివారం రాత్రి నియమిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.స్వామి వారి ఉత్సవాల సందర్భంగా పుల్ అడిషనల్ చార్జ్ ఈవోగా దేవాదాయశాఖ ప్రధాన కార్యాలయ గెజిటెడ్ సూపరింటెండెంట్ కె.రామాంజనేయులుకు మల్లన్న ఆలయ ఈవో బాధ్యతలు అప్పగించారు. మూడు నెలల సమయంలో మల్లన్న ఆలయ ఈవోగా మరో నాలుగు నెలల్లో రిటైర్డు కాబోతున్న మరో అధికారి అన్నపూర్ణను దేవాదాయశాఖ ఉన్నతాధికారులు నియమించడం వెనుక రాజకీయ కోణం ఉన్నట్లు స్థానికంగా చర్చించుకుంటున్నారు.ఇటీవల స్వామి వారి ఆలయంలో మ్యూజికల్ ఈవెంట్ నిర్వహణ విషయంలో ఆలయ ఈవో రామాంజనేయులు నిరాకరించడంతో మల్లన్న ఆలయ ఈవో బాధ్యతలు తొలిగించి ఆయన స్థానంలో మరో అధికారిని నియమించినట్లు సమాచారం.



గజ్వేల్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

దుబ్బాకలో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి: బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్: జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు

- జిల్లా వ్యాప్తంగా జయంతి
- విగ్రహాలు,చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

జిల్లా వ్యాప్తంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలు,చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లో పయనించి దేశ సేవ చేయాలని పిలుపునిచ్చారు. బడుగుల బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన నాయకుడు బాబూజగ్జీవన్‌రామ్ అని, నేటితరం యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 5

తొగుట: తుక్కాపూర్‌లో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు



సిద్దిపేట: విజేతలకు బహుమతులు అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు



చేర్యాలలో ఎమ్మార్పీఎస్-టీఎస్ ఆధ్వర్యంలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహిస్తున్న నాయకులు

సిద్దిపేట టౌన్: బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంజీరా రచయిత సంఘం ప్రతినిధులు

ధూళిమిట్టలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మర్కూక్: చేబర్తిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న నాయకులు



బెజ్జంకిలో జగ్జీవన్‌రామ్ ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కొమురవెల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

గజ్వేల్, ఏప్రిల్ 5: శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఏసీపీ పురుషోత్తంరెడ్డి తెలిపారు. శనివారం శ్రీరామనవమి, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల మత భేదాలు లేకుండా కలిసిమెలిసి ఉండడం చాలా ముఖ్యమని, సమస్య జరిగితే కుల, మత పెద్దల సమక్షంలో పరిష్కరించుకునేలా ఉండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సీఐలు సైదా, ముత్యంరాజు, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

తొగుట, ఏప్రిల్ 5: మద్యానికి బానిసై ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రమైన తొగుటలో చోటు చేసుకుంది. ఎస్సై రవికాంతారావు వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మ్యాకల స్వామి(35) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల మద్యానికి బానిసై మత్తులో శనివారం ఇంటి వెనుకాల ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నట్లు తెలిపారు.

చలివేంద్ర ప్రారంభం

కిష్టాపూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చిన్నకోడూర్, ఏప్రిల్ 5: మండలంలోని కిష్టాపూర్‌లో మేడిశెట్టి వెంకయ్య ,లక్ష్మి జ్ఞాపకార్థం శనివారం చలివేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ప్రారంభించడం సంతోషకరమన్నారు. వాహనదారులు, గ్రామస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన వికాస కోఆర్డినేటర్లు అన్నవేరి, సుజాత, లక్ష్మి, కుటుంబ సభ్యులు పద్మ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ నర్సింగరావు

చేర్యాల, ఏప్రిల్ 5: మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంజూరు చేయించిన రూ. 2,47,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు శనివారం పట్టణంలో అందజేశారు. ఎండీ ఖాజాపాషాకు రూ. 60వేలు, యంసాని అనసూర్యకు రూ. 42,500, అయేషాతమ్మినకు రూ. 60 వేలు, పొన్నబోయిన కవితకు(వీరన్నపేట) రూ. 25వేల చెక్కులు అందించారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీఖాజా, నాయకులు బుట్టి యాదగిరి, వెలగల దుర్గయ్య, తమ్మలపల్లి శ్రీనివాస ఎర్రమైసగల్ల గణేశ్ పాల్గొన్నారు.

ఇద్దరు నిందితులకు రిమాండ్

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 5: వాహనాల ఫోర్జరీ కాగితాలు సృష్టస్తూ బైక్‌లను దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.ఈ మేరకు సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ శనివారం వివరాలు వెల్లడించారు. పట్టణంలోని కేసీఆర్ నగర్‌కు చెందిన కృష్ణ ఆదర్శనగర్ క్రిష్టయన్ భవన్ ముందు నిలిపిన బైక్‌ను దొంగిలించాడు. సిద్దిపేట మార్కెట్ వద్ద పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో కృష్ణ పారిపోతుండగా పట్టుకున్నామన్నారు.అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా బైకులు దొంగిలించి వాటికి నాగరాజు సహకారంతో ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి విక్రయించడం లేదా కుదవపెట్టడం చేస్తున్నామన్నారు. ఇద్దరి నుంచి రెండు బైక్‌లు, కంప్యూటర్, ప్రింటర్లు, సీపీయూలను స్వాధీనం చేసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించామన్నారు. ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది సుధాకర్‌రెడ్డి,కనకరాజు, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏజెన్సీ పై కేసు నమోదు

చేర్యాల, ఏప్రిల్ 5 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించే హిమాన్స్ సంస్థపై కొమురవెల్లి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.ఆలయం నుంచి సిబ్బంది పేరిట ఈఎస్ఐ, పీఎఫ్ తదితర అలవెన్స్‌లు రూ.14లక్షల పైచిలుకు డబ్బులు తీసుకుని తన సొంతానికి వాడుకున్న సంస్థపై ఆలయ ఈవోతో పాటు ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో చేర్యాల సీఐ శ్రీను విచారణ జరిపిన అనంతరం సదరు సంస్థపై కేసు నమోదు చేశారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి భూమి పూజ

జగదేవపూర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

జగదేవపూర్, ఏప్రిల్ 5: మండల కేంద్రంలో శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలోబాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల పక్షాన పోరాడిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అగ్నివీర్ ఆర్మీకి ఉచిత శిక్షణ

గజ్వేల్, ఏప్రిల్ 5: అగ్నివీర్‌లో చేరేందుకు యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్, రిటైర్డు ఆర్మీ సైనికుడు నీల చంద్రం శనివారం ప్రకటనలో తెలిపారు.17.5 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల వయస్సుతో పాటు పదోతరగతి పాస్ అయిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్‌కు దరఖాస్తులు అందజేయాలి

గజ్వేల్, ఏప్రిల్ 5: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2017-18 నుంచి 2020-21 విద్యా సంవత్సరం వరకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన దరఖాస్తు ఫారాలను ఈనెల 11లోగా అందజేయాలని ప్రిన్సిపాల్ అనిత అబ్రహం శనివారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు స్కాలర్‌షిప్ స్టేటస్ ఫామ్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, మొదటి, రెండో, మూడో సంవత్సరానికి సంబంధించిన ఫీజు రసీదులు జతచేసి అందజేసిన వారికి బ్యాంకు ఖాతాలో రీయింబర్స్‌మెంట్ జమచేస్తామని తెలిపారు.

రాములోరి కల్యాణానికి ఆలయాలు ముస్తాబు

హుస్నాబాద్ టౌన్: పట్టణంలోని రామవరం రోడ్డులో ఉత్సవాలకు ముస్తాబైన సీతారాముల ఆలయం

మిరుదొడ్డిలోని సీతారామచంద్ర స్వామి ఆలయం

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 5: శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణానికి పట్టణంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని రామవరం రహదారిలోని సీతారాముల ఆలయం, దాసాంజనేయస్వామి ఆలయం, గోదాంగడ్డ ఆంజనేయస్వామి ఆల యం, సాయిబాబా ఆలయం, ఆర్యవైశ్య భవన్ తదితరప్రాంతాల్లో ఆదివారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

పండుగకు సర్వం సిద్ధం

మిరుదొడ్డి, ఏప్రిల్ 5 : మిరుదొడ్డిలో సీతారాములు దేవాలయంలో శ్రీరామనవమి పండుగ వైభవంగా జరుపుకోవటానికి మిరుదొడ్డి ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆలయ కమిటీ చైర్మన్ తోట కమలాకర్‌రెడ్డి దంపతులు సీతారాములు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

కుకునూరుపల్లి మండల కేంద్రంలో..

కొండాపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 5: కుకునూరుపల్లి మండల కేంద్రంలో సీతరామచంద్ర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆరు రోజుల పాటు కొనసాగే శ్రీరామనవమి వేడుకలు ఆలయాన్ని నిర్వాహకులు సిద్ధం చేశారు. శనివారం వేడుకలు ఆలయ అర్చకులు అంకురార్పణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.